





# మహిమ శబ్దం

...శబ్దము వచ్చిన తరువాత
యేసు మాత్రమే అగపడెను
- లూకా 9:36

ఆధ్యాత్మిక వారపత్రిక

RNI No. APTEL/2007/20130
Postal Regd. No. H/RMY/61/2023-25
Despatch Head Post Office, RJY

Post Box No.3, SriRamNagar Post, RJY-5

www.mahimasabdam.com
mahimasabdam.tv@gmail.com

సంపుటి : 20 సంచిక : 45 ఎడిటర్ : జి.ఎన్.రావు, 9390209376 శుక్రవారం, జనవరి 24 - 30, 2025 వెల : నెలలో పక్షమునకు రూ. 25/- పేజీలు : 8


# హేమాను ప్రార్థన



బైబిల్ గ్రంథంలో ఎందరో ప్రార్థనా పరులు ఉన్నారు. వీరిలో మరుగున పడిన వారు కొందరు, మన మనస్సుకు నచ్చునివారు మరికొందరు. ఈ రెండు కోవలకు చెందిన వాడే 'హేమాను'.

ఇతని గూర్చి ఎక్కువ సమాచారం బైబిల్ గ్రంథములో లేదు. ఇతనిని గూర్చి బైబిల్ గ్రంథం సంక్షిప్తంగానే చెబుతుంది. హేమాను దావీదు కాలంలో జీవించిన వ్యక్తి అని మనకు తెలుస్తుంది. దావీదు సంగీత విద్వాంసులలో ఇతడొకడని గ్రహించాలి. ఇతడు రచించిన ఒకే ఒక్క కీర్తన మాత్రమే మనకు లభ్యమయింది. అదే "88'వ కీర్తన. ఇందులో మచ్చుకైనా ఆనంద ఛాయలు ఆహ్లాద విషయాలు కానరావు.

చాలా తీవ్రంగా కృంగిపోయిన మనస్సు, అంతకంటే ఎక్కువగా పగిలిపోయిన హృదయం, గుబులు పుట్టించే ఆలోచనలు, చీకటి ఛాయలు ఇందులో మనకు కనిపిస్తాయి.

హేమాను విషయం ధ్యానిస్తుంటే మహాశ్రమల కొలిమి నుండి వచ్చిన యోబు భక్తుడు జ్ఞప్తికి వస్తాడు. శ్రమల విషయంలో ఇరువురి జీవితాలకు దగ్గరి సంబంధాలు గోచరమవుతాయి. దేవుని బిడ్డలమైన మనం కూడా అప్పుడప్పుడు ఇలాంటి శ్రమల గుండా వెళ్ళవలసి వస్తుంది.

మధురమైన అలరించే స్వరాన్ని కోకిల మానవులకు వినిపిస్తుంది. దాని రహస్యం చాలామందికి తెలియదు. ఎందుకా పక్షి చక్కని స్వరం కలిగివుందో తెలుసా? అది తన శరీరాన్ని ముల్లుకేసి గుచ్చుకొంటూ శ్రమ అనుభవిస్తూ పాడుతుందట. శ్రమలు లేకుంటే శ్రావ్యత లేదు.

యోబు, హేమానుల జీవితాలు అంతటి మహోన్నతమైన స్థాయిని అధిరోహించినవే. ఇది అతిశయోక్తి కాదు. శ్రమానుభవంలో చేసే ప్రార్థనలు దేవునికి అంగీకృతములౌతాయి. "విశ్వాసులు తమ శ్రమలను పాలరాళ్ళపై వ్రాస్తారు. సుఖాలను ఇసుక తెన్నెలపై వ్రాస్తారు" అని ఛార్లెస్ స్పర్జన్ గారు చెప్పారు.

హేమాను తన కష్టాలను కడగండ్లను పాలరాయిపై వ్రాయలేదు. గాని ఈయన శ్రమ జీవితం ద్వారా మనం నేర్చుకొనే ఏకైక పాఠం, కష్టాల ద్వారా ప్రభువుకు మనం ఇంకా సన్నిహితం కాగలం.

హేమాను గూర్చి మనకు తెలిసింది చాలా తక్కువే అయినా అతి తక్కువలోనే **(తరువాయి 5వ పేజీలో)**

# దేవుని మట్టపు గుండు



Plumb Line అనేది ఒక తాడుకు చివరన చిన్న బరువును కలిగి ఉంటుంది. ఒక పనివాడు (తాపీ మేస్త్రీ) నిలువుగా ఉండవలసిన గోడ సరిగా ఉందో లేదో మట్టపు గుండు లేక వడంబము ద్వారా తెలుసుకుంటాడు. మట్టపు గుండును గోడకు ఆనించి గోడ నిలువుగా వుండేటట్టు సరిచేస్తాడు. అదే విధానములో దేవుని మట్టపు గుండును ఉపయోగించి దేవుని ప్రమాణాల మేరకు మనము ఉన్నామో లేదో దేవుడు కొలుస్తాడు.

దేవుని మట్టపు గుండు, దేవుని అగ్ని, దేవుని కొలకర్రను బట్టి దేవుని రాజ్యానికి మనము సరిపోతామో లేదో దేవుడు తెలుసుకుంటాడు.

ఆ విధంగా దేవుడు తన ప్రమాణాలకు అనుగుణంగా మన ప్రమాణాలు ఉన్నవో లేవో కొలుస్తాడు.

1. మనం క్రైస్తవ జీవన ప్రమాణాలతో ఉన్నామో లేదో తెలుసుకోవడానికి దేవుడు మట్టపుగుండును (ప్లమ్ లైనన్ను) ఉపయోగిస్తాడు.

2. మనం క్రైస్తవ జీవన ప్రమాణాలతో ఉన్నామో లేదో తెలుసుకోవడానికి దేవుడు అగ్నిని ఉపయోగిస్తాడు.

3. మనము క్రైస్తవ జీవన ప్రమాణాలతో ఉన్నామో లేదో తెలుసుకోవడానికి దేవుడు కొలిచే కడ్డీని లేక కొలకఱ్ఱను ఉపయోగిస్తాడు.

**1. మనం క్రైస్తవ జీవన ప్రమాణాలతో ఉన్నామో లేదో తెలుసుకోవడానికి దేవుడు మట్టపు గుండును (ప్లమ్ లైన్‌ను) ఉపయోగిస్తాడు (ఆమోసు 7:7,8) :**

మరియు యెహోవా తాను మట్టపుగుండు చేత పట్టుకొని గుండు పెట్టి చక్కగా కట్టబడిన యొక గోడమీద నిలువబడి ఇట్లు దర్శనరీతిగా నాకు కనుపరచెను (ఆమోసు 7:7).

యెహోవా – ఆమోసూ, నీకు కనబడుచున్న దేమని నన్నడుగగా నాకు మట్టపు గుండు కనబడుచున్నదని నేనంటిని. అప్పుడు యెహోవా సెలవిచ్చిన దేమనగా నా జనులగు ఇశ్రాయేలీయుల మధ్యను మట్టపు గుండు వేయబోవు చున్నాను. నేనికను వారిని దాటిపోను (ఆమోసు 7:8).

**ఆమోసు దినాలలో ఇశ్రాయేలు యొక్క అధ్వాన్న ఆధ్యాత్మిక స్థితి :**

1. ఆమోసు దినములలో చెడుకాలముగా ఉన్నది (ఆమోసు 5:13).

2. ఇశ్రాయేలు యొక్క అన్యాయపు స్థితి, రాబోయే తీర్పు గురించి ఆమోసు ఇశ్రాయేలు వారికి గుర్తుచేశాడు (ఆమోసు 4:13).

3. ఓ ఇశ్రాయేలు నీ దేవునిని కలుసుకొనడానికి సిద్ధంగా ఉండు అని హెచ్చరించాడు (ఆమోసు 4:12; 8:12).

4. పేదల పట్ల వారికి కనికరము లేదు (ఆమోసు 2:6).

5. వారికి సంపద పట్ల తృప్తి చెందని కోరిక వున్నది (ఆమోసు 3:12,15).

6. దేవుని పట్ల కృతజ్ఞత లేనివారు గౌరవము లేనివారుగా వారు ఉన్నారు (ఆమోసు 2:9–12).

7. దైవిక ప్రత్యక్షతను వారు తిరస్కరించారు (ఆమోసు 3:1,2,10).

8. విగ్రహారాధన దోషాన్ని కలిగి ఉన్నారు (ఆమోసు 3:14).

9. దేవుడు తమతో ఉన్నాడనే భ్రమలో ఉన్నారు (ఆమోసు 5:14,15; 18:9,10).

10. వారు గర్వముతో నిండియున్నారు (ఆమోసు 6:8).

11. వారు మోసగాళ్లుగా ఉన్నారు (ఆమోసు 8:5,6).

ఇశ్రాయేలీయుల **(తరువాయి 2వ పేజీలో)**



## అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేశారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం స్వీకారం చేశారు వాషింగ్టన్ డీసీ క్యాపిటల్ హిల్ రోటుండా ఇండోర్లో ట్రంప్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. అమెరికాకు అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నిక కావడం ఇది రెండోసారి. ఇక అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు. ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత్ నుంచి విదేశాంగ మంత్రి జై శంకర్ హాజరయ్యారు. ప్రమాణ స్వీకార ప్రసంగంలో, ఆయన అమెరికాను "స్వర్ణ యుగం"గా మార్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. అమెరికన్ ప్రజల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, మరియు జాతీయ భద్రతను ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. అమెరికన్ ప్రజల ఐక్యతను, స్వాతంత్ర్యాన్ని, మరియు స్వాభిమానాన్ని పునరుద్ధరించేందుకు తన విధానాలను ప్రకటించారు.




# దేవుని మట్టపు గుండు



**(1వ పేజీ తరువాయి)** ఆధ్యాత్మిక భ్రష్టత్వంను బట్టి దేవుని మట్టపు గుండుతో కొలిచి ఇశ్రాయేలీయులను శిక్షిస్తానని ఆమోసు ద్వారా హెచ్చరిస్తున్నాడు.

ఆమోసు దినాలలో వలె ప్రస్తుత అంత్యకాల దినాలలో మనుష్యులు ఉన్నారు.

**2. మనం క్రైస్తవ జీవన ప్రమాణాలతో ఉన్నామో లేదో తెలుసుకోవడానికి దేవుడు అగ్నిని ఉపయోగిస్తాడు :**

దేవుడు మన జీవన ప్రమాణాలు ఆయన ప్రమాణాలకు లోబడి ఉన్నామో లేదో కొన్నిసార్లు మట్టపు గుండు బదులు అగ్నిని ఉపయోగిస్తాడు.

నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్ష వలన శుద్ధపరచబడుచున్నది గదా? దాని కంటే అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనపుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును (1పేతురు 1:7).

**3. మనము క్రైస్తవ జీవన ప్రమాణాలతో ఉన్నామో లేదో తెలుసుకోవడానికి దేవుడు కొలిచే కడ్డీని లేక కొలకఱ్ఱను ఉపయోగిస్తాడు :**

అంత్యకాలములో చాలా సంఘాలు ఆధ్యాత్మిక దారిద్ర్యముతో ఉన్నాయి. దేవుడు వారిని కొలకఱ్ఱతో కొలుస్తాడు. క్రైస్తవులు దేవుడు నిర్ధేశించిన ప్రమాణాల మేరకు జీవిస్తున్నారో లేదో అనేది కొలకఱ్ఱతో కొలిచినపుడు తెలిసిపోతుంది.

దేవుని హృదయములో మన హృదయాలు ఏలాగున సమలేఖనం అవుతున్నాయో కొలకఱ్ఱ పరీక్షలో తేలిపోతుంది.

మరియు ఒకడు చేతికఱ్ఱ వంటి కొలకఱ్ఱ నాకిచ్చి – నీవు లేచి దేవుని ఆలయమును బలిపీఠమును కొలత వేసి, ఆలయములో పూజించువారిని లెక్కపెట్టుము (ప్రకటన 11:1).

మనము జీవము గలిగిన దేవుని ఆలయము దేవుని ఆలయానికి విగ్రహాలకు సంబంధము ఏమి లేదు. ఎందుకనగా మనము సజీవుడైన దేవుని యొక్క ఆలయమై యున్నాము.

మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమిపొత్తు? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక? మనము జీవముగల దేవుని ఆలయమై యున్నాము; అందుకు దేవుడీలాగు సెల విచ్చుచున్నాడు. నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనై యుందును వారు నా ప్రజలైయుందురు. కావున మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైనదానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు. మరియు నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినై యుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు (2కొరింథీ 6:14–18).

సజీవమైన దేవుని దేవాలయము అనగా మనము సత్యమైన పరిశుద్ధమైన జీవితాలను గడపాలి. మనము ఈ లోకపు పాపపు విషయాలతో జీవించకూడదు. దేవుని మందిరముగా ఉండడమంటే మన మధ్య నివసించే పరిశుద్ధ దేవునితో మనము సంబంధము కలిగి ఉండాలని గ్రహించాలి. దేవుడు పరిశుద్ధుడు గనుక ఆయన ప్రజలు కూడా పరిశుద్ధులుగానే జీవించాలి. దేవుడు మనకు ఆయన నీతి, శక్తి, మార్గము, ఉద్ధేశ్యమును అనేక రూపాలలో రుజువు చేశాడు. వేలాది మంది సాక్షుల దృష్టిలో దేవుడు అనేక అద్భుతాలు, అనేక సూచనలు చేశాడు. ఎప్పటికప్పుడు దేవుని పట్ల మన నమ్మకము ద్విగుణీకృతము అగులాగున దేవుడు మన జీవితాల్లో అనేక కార్యాలు చేస్తాడు. మృతులలో నుండి యేసును లేపుట ద్వారా ఆయన శక్తిని ప్రదర్శిస్తున్నాడు. దేవుని సత్యాలను పరిశీలన మరియు ప్రయోగాల ద్వారా అనేక మంది ధృవీకరించుకున్నారు.

మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులమగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తులులను గాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులను గాను, కొందరిని కాపరులను గాను ఉపదేశకులను గాను నియమించెను. అందువలన మనమిక మీదట పసిపిల్లలమై యుండి, మనుష్యుల మాయోపాయముల చేత వంచనతోను, తప్పు మార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడిన వారమైనట్లుండక ప్రేమగలిగి సత్యము చెప్పుచు క్రీస్తు వలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము (ఎఫెసీ 4:11–15).

కొన్ని సందర్భాలలో ప్రార్థనకు వెంటనే సమాధానం ఇవ్వడము ద్వారా మనకు జరుగబోయే హాని నుండి అద్భుతంగా దేవుడు మనలను రక్షించడం ద్వారా మనతో దేవుడు తన వ్యక్తిగత సంబంధాన్ని కూడా ధృవీకరిస్తాడు. ఒకవేళ దేవునికి మనకి ఉన్న సంబంధము క్షీణిస్తున్నపుడు, హెచ్చరించడానికి ఒక పరీక్ష లేదా విచారణను అనుమతించడం ద్వారా దేవుడు మనలను మేల్కొలుపుతాడు. అటువంటి విపత్కర పరిస్థితుల్లో దేవునికి దగ్గరగా అవడానికి ఆయన చేసే పరీక్ష ఉపకరిస్తుంది. మన జీవితాల్లో దేవుడు పెట్టే పరీక్ష మనము విశ్వాసములో పడిపోకుండా ఉండే విధముగా మరియు గర్వములో మునిగి పోకుండా ఉండే విధంగా చేయును. ఈ పరీక్షలోనే దేవుడు ప్లంబ్ లైన్ సూత్రములో బోధిస్తున్నాడు. ఆధ్యాత్మికత, నైతికత, వాస్తవికతను పరీక్షించడానికి దేవుడు PLUMB LINE పరీక్షను ఉపయోగిస్తున్నాడని ఆమోసు అర్థం చేసుకున్నాడు. ఈ ఇశ్రాయేలీయులు దేవుని ప్రజలా? వీరు దేవుని లక్షణాలను కలిగి యున్నారా? అని దేవుడు ఈ మట్టపు గుండు ద్వారా తెలుసుకోవాలనుకున్నాడు.

ఇదే ఆలోచనను క్రొత్త నిబంధనలో దేవుడు సంఘమునకు బయలుపరిచాడు. దేవుని రాజ్యములో, దేవుని ప్రజలు, దేవుని ప్రమాణాల మేరకు నివసిస్తున్నారా లేదా అని దేవుడు కొలకఱ్ఱను ఉపయోగించి తెలుసుకుంటాడు. ఇచట ప్లంబ్ లైన్‌కు బదులు కొలకఱ్ఱగా అగ్ని పరీక్షను కూడా చేస్తాడు.

మేము దేవుని జతపనివారమై యున్నాము; మీరు దేవుని వ్యవసాయమును దేవుని గృహమునై యున్నారు. దేవుడు నాకనుగ్రహించిన కృపచొప్పున నేను నేర్పరియైన శిల్పకారునివలె పునాదివేసితిని, మరియొకడు దాని మీద కట్టుచున్నాడు; ప్రతివాడు దానిమీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచుకొనవలెను. వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు; ఈ పునాది యేసు క్రీస్తే. ఎవడైనను ఈ పునాదిమీద బంగారము, వెండి, వెలగల రాళ్లు, కఱ్ఱ, గడ్డి, కొయ్యకాలు మొదలైనవాటితో కట్టినయెడల, వాని వాని పని కనబడును, ఆ దినము దానిని తేటపరచును, అది అగ్నిచేత బయలు పరచబడును. మరియు వాని వాని పని యెట్టిదో దానిని అగ్నియే పరీక్షించును. పునాదిమీద ఒకడు కట్టిన పని నిలిచినయెడల వాడు జీతము పుచ్చుకొనును. ఒకని పని కాల్చివేయబడిన యెడల వానికి నష్టము కలుగును; అతడు తనమట్టుకు రక్షింపబడును గాని అగ్నిలో నుండి తప్పించుకొన్నట్టు రక్షింపబడును. మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? (1కొరింథీ 3:9–16).

దేవుని ప్రమాణాలకు తగిన విధముగా లవొదకయలోని సంఘసభ్యులు నడవకపోవడం వలన దేవుడు వారిని గట్టిగా హెచ్చరిస్తున్నాడు.

లవొదకయలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము ఆమేన్ అనువాడును నమ్మకమైన సత్యసాక్షియు దేవుని సృష్టికి ఆదియునైనవాడు చెప్పు సంగతులేవనగా నీ క్రియలను నేనెరుగుదును, నీవు చల్లగానైనను వెచ్చగానైనను లేవు; నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండిన మేలు. నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండక, నులివెచ్చనగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోట నుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను. నీవు దౌర్భాగ్యుడవును దిక్కుమాలిన వాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడవునై యున్నావని యెరుగక నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు. నీవు ధనవృద్ధి చేసికొనునట్లు అగ్నిలో పుటమువేయబడిన బంగారమును, నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు ధరించుకొనుటకు తెల్లని వస్త్రములను, నీకు దృష్టికలుగునట్లు నీ కన్నులకు కాటుకను నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను. నేను ప్రేమించువారినందరిని గద్దించి శిక్షించుచున్నాను గనుక నీవు ఆసక్తి కలిగి మారు మనస్సు పొందుము. ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము. నేను జయించి నా తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండి యున్న ప్రకారము జయించువానిని నాతోకూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను. సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక (ప్రకటన 3:14–22).

దేవుడు మనకు యేసు ద్వారా దయను అనుగ్రహించాడు. ఆయన దయను పొందిన వారముగా దేవుని చట్టాలు పాటించడంలో విశ్వాసులు నిర్లక్ష్యం వహించకూడదు. దేవుడు ఇశ్రాయేలీయులను తన స్వకీయ జనాంగముగా మొదట ఎన్నుకున్నాడు. అయితే వారు దేవుని తిరస్కరించిన తరువాత దేవుని రాజ్యములో వుండే అవకాశాన్ని అన్యజనులకు ఇచ్చారు.

దేవుని చట్టాలకు విశ్వాసులు లోబడాలి. ఒకవేళ ఆలాగున లేకుంటే పశ్చాత్తాపము చెంది తిరిగి దేవుని మార్గములోనికి రావాలి. దేవుని సేవకులందరు కొలకఱ్ఱతో దేవుని ఆలయాన్ని దానిలోని వారందరిని కొలిచే సమయము త్వరలోనే ఉన్నదని సంతోషించాలి. క్రీస్తు వధువు సిద్ధపరిచే విధానముగా అనేకులను విశ్వాసులుగా మారే విధముగా కృషిచేయాలి. దేవుని తీర్పు మన యొద్దనే ఆరంభమైతే దానికి విధేయతతో సిద్ధపడాలి.

ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గుపడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను. తీర్పు దేవుని ఇంటియొద్ద ఆరంభమగు కాలము వచ్చి యున్నది; అది మనయొద్దనే ఆరంభమైతే దేవుని సువార్తకు అవిధేయులైన వారి గతి యేమవును? మరియు నీతి మంతుడే రక్షింపబడుట దుర్లభమైతే భక్తిహీనుడును పాపియు ఎక్కడ నిలుతురు? కాబట్టి దేవుని చిత్తప్రకారము బాధపడువారు సత్ప్రవర్తన గలవారై, నమ్మకమైన సృష్టికర్తకు తమ ఆత్మలను అప్పగించుకొనవలెను (1పేతురు 4:16–19).

దేవుడు కొలకఱ్ఱతో మనలను కొలిచినప్పుడు ఈ క్రింది విషయాలను మనము గుర్తించుకోవాలి.

దేవుని ప్రమాణాలకు దగ్గరగా లేక దూరంగా జీవిస్తున్నామా? మనము దేవుని ప్రమాణాలకు నిటారుగా వున్నామా? పడిపోయామా? దేవుని రాజ్యానికి మనము సరిపోతామా? లేదా? ఈ ప్రశ్నలను ఎల్లవేళలా విశ్వాసులు తమలో తాము ప్రశ్నించుకుంటూ విశ్వాస జీవితములో నిరీక్షణతో ముందుకు కొనసాగాలి. **– డా॥గుమ్మడి సామ్యూల్ మోజెస్**

## ఉపమానం

# దేవుని అద్భుతమైన సృష్టి

గ్రద్ద దక్షిణాఫ్రికా నుండి ఫిన్లాండ్ వరకు సగటున రోజుకు 230 కి.మీ ప్రయాణించే సమయంలో GPS ట్రాకర్ అమర్చుకొన్నదా అని సందేహం వచ్చింది.

ఇది ఉత్తరాన ఎడారిని చేరుకునే వరకు ఆఫ్రికన్ భూభాగాల మీదుగా సరళ రేఖలో ప్రయాణిస్తుంది, ఆపై సూడాన్, ఈజిప్ట్ మీదుగా నైలు నది ప్రవహించే దిశగా వెళ్తుంది, (మ్యాప్ MAP చూడండి)ఆపై మధ్యధరా సముద్రం మీదుగా ఎగరదు.

ఇది సిరియా, లెబనాన్‌లను దాటుతుంది. నల్ల సముద్రం (Black Sea) మీదుగా ఎగరదు, ఎందుకంటే దాహం వేస్తే, మధ్యధరా సముద్రం నీరు గానీ, నల్ల సముద్రం నీరు గానీ త్రాగలేదు.

ఇది సరళ రేఖలో కొనసాగి 42 రోజుల తర్వాత ఫిన్లాండ్ చేరుకుంటుంది.

భగవంతుని సృష్టి ఎంత అద్భుతమైనది. కానీ విచారకరమైన విషయం ఏమిటంటే మానవులు దేవుణ్ణి నిర్లక్ష్యం చేస్తారు.

ఆకాశములకెగురు సంకుబుడి కొంగయైనను తన కాలము నెరుగును, తెల్ల గువ్వయు మంగలకత్తిపిట్టయు ఓదెకొరుకును తాము రావలసిన కాలమును ఎరుగును, అయితే నా ప్రజలు యెహోవా న్యాయవిధిని ఎరుగరు (యిర్మీయా 8:7). **– డా॥పి.బి.మనోహర్, 9848363638**




**2025 జనవరి 24, శుక్రవారము :**

మణిపూర్ రాష్ట్ర ప్రజల కొరకు ప్రార్థించండి. మణిపూర్లో జాతి హింస చెలరేగిన తొమ్మిది నెలల తర్వాత సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన 42 ప్రత్యేక దర్యాప్తు బృందాలు సిట్ నమోదైన 3023 కేసుల్లో కేవలం ఆరు శాతం కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేశాయి. మణిపూర్ రాష్ట్ర ప్రజల న్యాయం కొరకు ప్రార్థన చేయండి.

**2025 జనవరి 25, శనివారము :**

అండమాన్ నికోబార్ దీవుల్లో సువార్త అందని ప్రజల కొరకు ప్రార్థించండి. అండమాన్ నికోబార్ లో 38 ద్వీపంలు ఉన్నవి. దీనిలో 25 శాతం ప్రజలు ముఖ్యమైన పెద్ద పెద్ద దీవులలో ఉండగా మిగిలిన 75% మారుమూల దీవులలో నివసిస్తున్నారు. వీరిలో హిందువులు ముస్లింలు బెంగాలీలు, మలయాళీలు, తెలుగువారు, తమిళ ఒరియ ముండా భాషలు మాట్లాడు ప్రజలకు వారి వారి భాషలలో సరిగా సువార్త అందటం లేదు. అట్టి ప్రజల రక్షణ కొరకు దయతో ప్రార్థించండి.

**2025 జనవరి 26, ఆదివారము :**

“రిపబ్లిక్ డే” పండుగ జరుపుకుంటున్న భారతీయులందరి కొరకు ప్రార్థించండి. అభివృద్ధి చెందుతున్న పధములో భారత్ ముందుకు కొనసాగుచుండగా ఇంకా నూతన పద్ధతులలో భారత్ ముందుకు కొనసాగాలని ప్రార్థించండి. విద్యా, వైద్య, ఆరోగ్య, వ్యవసాయ, పారిశ్రామిక, వ్యాపార రంగాలలో ఇండియా ఇంకా అభివృద్ధి చెందాలని ప్రార్థించండి. మన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారి కొరకు, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి కొరకు, వారి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**2025 జనవరి 27, సోమవారము :**

సిడో తుఫాను మొ జాంబిక్‌ను కూడా తాగింది. ఈ తుఫాన్ కారణంగా మొ జాంబిక్‌లో 34 మంది మరణించారు. 300 మంది గాయపడ్డారు 24 వేల మంది గృహాలు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. 150 ఫిషింగ్ బోట్లు దెబ్బతిన్నాయి. మృతుల కుటుంబాలను ఓదార్చి, బాధిత ప్రజలకు ప్రభువు సహాయం చేయి లాగున మొజాంబిక్ దేశ ప్రజల కొరకు ప్రార్థించండి.

**2025 జనవరి 28, మంగళవారము :**

మంకీ ఫాక్స్ రోగుల కొరకు ఈరోజు ప్రార్థించండి. అరబు దేశాల నుండి కేరళలోని కన్నురుకు వచ్చిన ఇద్దరు వ్యక్తులకు మంకీ ఫాక్స్ సోకినట్లు నిర్ధారించబడింది. ఈ వ్యాధి నిర్మూలన కొరకు ప్రార్థించండి.

**2025 జనవరి 29, బుధవారము :**

ఈక్విడర్ లాటిన్ అమెరికాలో నివసిస్తున్న అమర్ ఇండియన్ ప్రజల కొరకు ప్రార్థించండి. ఇండియన్లు 40 శాతం ఈక్వడార్‌లో స్థిరపడ్డారు. ఈక్వేడర్లో వీరు ఆర్థిక రాజకీయ సామాజిక, ఆత్మీయతల యందు అందరితో కలిసి ఐకమత్యంగా జీవించాలని ప్రార్థించండి.

**2025 జనవరి 30, గురువారము :**

ఇండోనేషియాలోని సుమెత్ర దీవుల కొరకు ప్రార్థించండి. ఈ భూమి మీద సువార్త అందని పెద్ద రాష్ట్రం సుమెత్ర. సుమెత్రలో 25 మిలియన్ల ప్రజలు ఉన్నారు. వీరంతా ముస్లింలు. వీరి మధ్యకు ముస్లిం సేవకులు వెళ్లిసువార్త ప్రకటించాలని ప్రభువును వేడుకొనండి.


శక్తిచేతనైనను బలము చేతనైనను కాక నా ఆత్మ చేతనే జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. జెకర్యా 4:7 |
నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను. ఫిలిప్పీ 4:13
38 వసంతాలు
యేసయ్య రక్షణ మందిరం-గోగివారిపేట వారు నిర్వహించు
యేసయ్య సువార్త సభలు
14 వ తేదీ
12 వ తేదీ
11 వ తేదీ
13 వ తేదీ
డా॥ జాన్ వెస్లీ గారు
క్రైస్ వర్షిప్ సెంటర్, రాజమండ్రి
సిస్టర్. బ్లెస్సీ వెస్లీ గారు
సిస్టర్. నిస్సీపాల్ గారు
రెవ. పాల్ ఇమ్మానుయేలు గారు
క్రైస్ టెంపుల్, విజయవాడ
2025 ఫిబ్రవరి
11 మంగళ, 12 బుధ, 13 గురు, 14 శుక్ర
ప్రతిరోజు రాత్రి 7 గం॥ ల నుండి....
అందరికీ ప్రతీ రోజూ ప్రేమవిందు
హైస్కూల్ గ్రౌండ్స్, కొత్తపేట
ప్రేమతో ఆహ్వానించువారు:
Watch Live on S DAVID LIVINGSTONE
ప్రభు సేవలో
పాస్టర్. ఎస్. సాలోమోను రాజు
పాస్టర్. ఎస్. డేవిడ్ లివింగ్‌స్టన్
యేసయ్య రక్షణ మందిరం సంఘసభ్యులు మరియు సాల్వేషన్ యూత్ గోగివారి పేట
వివరములకై సంప్రదించండి : 9177725825, 9989243943, 9652612733, 7036272534
9701651292, 9121586292
Pay7674997138


2025 ఫిబ్రవరి
16 ఆది 17 సోమ 18 మంగళ 19 బుధ
ప్రతి రోజూ సాయంత్రం 5 గంటలకు
MSR నగర్
క్వారీ మార్కెట్ ఏరియా
రాజమండ్రి
ప్రేమతో ఆహ్వానించువారు
సహో. ప్రేమ్‌రాజు మరియు సంఘసభ్యులు
పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెను - 1 థెస్స 4:7
యేసుక్రీస్తు పరిశుద్ధ సంఘం వారు
నిర్వహించు
హోలీ కన్వెన్షన్
HOLY CONVENTION
యేసుక్రీస్తు పరిశుద్ధ మహాసభలు
అందరికీ ఆహ్వానము
FOR MORE DETAILS
80 99 99 11 68
98 66 99 17 78
99 89 55 33 72
బ్రదర్ ప్రకాష్ గారు, సిద్ధిపేట
బ్రదర్ స్వామి గారు, శ్రీకాకుళం

## ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దైవజనులు ఫ్రాంక్లిన్ గ్రహమ్



డొనాల్డ్ ట్రంప్ యొక్క ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దైవజనులు ఫ్రాంక్లిన్ గ్రహం ప్రసంగిస్తూ, ట్రంప్ కోసం ప్రార్థించారు. ఆయన మాట్లాడుతూ, "ప్రభువు, ఈ నాయకుడు దేశానికి ఉత్తమ మార్గాన్ని చూపాలని, ఆయన నిర్ణయాలకు నీ జ్ఞానం తోడ్పడాలని ప్రార్థిస్తున్నాము" అని పేర్కొన్నారు. ట్రంప్‌కు దేవుని దయ, మార్గదర్శకత్వం మరియు శక్తి కలిగించాలని కోరారు. ఈ ప్రసంగం ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ఆధ్యాత్మిక గౌరవాన్ని ఇచ్చింది. గ్రాహమ్ డొనాల్డ్ ట్రంప్‌ను, ఆయన భవిష్యత్తు నిర్ణయాలలో దేవుని సహాయం కోరుతూ ప్రార్థించారు.










## పాస్టర్లపై తగ్గుతున్న విశ్వాసం

గాలప్ సంస్థ తాజా సర్వే వెల్లడించింది, ఈ సర్వేలో పాస్టర్లపై ప్రజల నమ్మకం గతంలో కన్నా తగ్గిపోతోందని తెలియజేసింది. 2000–2009లో 56% మంది పాస్టర్లను నమ్మదగినవారిగా భావించగా, ఈ సంఖ్య ఇప్పుడు 30%కి పడిపోయింది. ఆటో మెకానిక్స్, బ్యాంకర్లు వంటి వృత్తుల కంటే పాస్టర్లపై నమ్మకం తక్కువగా ఉంది. పాస్టర్లను 20% మంది నిష్పక్షపాతంగా లేదా తక్కువ నైతికత కలిగినవారిగా చూస్తున్నారు. నర్సులు, ఉపాధ్యాయులు, సైనిక అధికారులు వంటి ఇతర వృత్తులతో పోలిస్తే, పాస్టర్లపై ప్రజల విశ్వాసం క్షీణించడం గమనార్హం.

## హిజ్కియా కాలం నాటి నిర్మాణం కనుగున్న ఇశ్రాయేల్

ఇశ్రాయేల్ పురావస్తు సంస్థ జెరూషలేమ్‌లోని దావీదు నగరంలో మొదటి దేవాలయకాలానికి చెందిన ఒక ప్రత్యేక నిర్మాణాన్ని కనుగొంది. ఈ నిర్మాణంలో ఎనిమిది రాతి గుహలు, పూజా కార్యక్రమాలకు ఉపయోగించిన నిలువుగల రాయి (మత్సేవా), ఆలివ్ నూనె మరియు వైన్ తయారీ ప్రెస్లు ఉన్నాయి. అంతేకాక, 8వ శతాబ్దం నాటి వంట పాత్రలు, ప్రాచీన హెబ్రూ శాసనాలతో కూడిన జార్లు, మరియు ఇతర వస్తువులు కూడా లభించాయి. ఈ నిర్మాణం రాజు హిజ్కియా కాలంలో పూజా ప్రథా సంస్కరణల కారణంగా ఉపయోగం నిలిపివేసినట్లు భావిస్తున్నారు.

## 2024లో ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవుల హింస

నైజీరియా మొదటి స్థానం, భారత్ 11వ స్థానం 2024 సంవత్సరంలో క్రైస్తవుల హత్యలు, అపహరణలలో నైజీరియా మొదటి స్థానంలో నిలిచింది. 'వర్ద్ వాచ్ లిస్ట్' నివేదిక ప్రకారం, నైజీరియాలో 3,100 మంది క్రైస్తవులు హత్యకు గురై, 2,830 మంది అపహరించబడ్డారు. భారత్ 2,176 అరెస్టులతో 11వ స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి 7 మంది క్రైస్తవులలో ఒకరు అన్యాయంగా హింసకు గురవుతున్నారు. ఆఫ్రికాలో ప్రతి ఐదుగురలో ఒకరు, ఆసియాలో ప్రతి ఐదుగురిలో ఇద్దరు క్రైస్తవులు హింసను ఎదుర్కొంటున్నారు. 2024లో 4,476 క్రైస్తవులు హత్యకు గురయ్యారు, 7,679 చర్చిలు ధ్వంసం చేయబడ్డాయి, 4,744 క్రైస్తవులు కారాగారాల్లో ఉన్నారు.

## హమాస్ చెర ముగ్గురు ఇశ్రాయేలీయులు విముక్తి

హమాస్ చెరలో 471 రోజుల పాటు ఉన్న రోమీ గోనెన్, డొరోన్ స్టీన్ బ్రెచర్, ఎమిలీ డమారీ అనే ముగ్గురు ఇశ్రాయేలీ మహిళలు విడుదలయ్యారు. వారు ఇజ్రాయెల్ సరిహద్దు దాటి స్వదేశానికి చేరుకున్నారు. ఈ విడుదల ఇజ్రాయెల్–హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా జరిగింది. మొత్తం 33 మంది బందీలను ఆరు వారాల్లో విడతల వారీగా విడుదల చేయనున్నారు.









# హేమాను ప్రార్థన



(1వ పేజీ తరువాయి) ఎక్కువ ఆధ్యాత్మిక పాఠాలను మనం నేర్చుకొంటాము. హేమాను జీవితం గురించి 88వ కీర్తన పై భాగంలో చిన్ని చిన్న అక్షరాలతో వ్రాసి ఉంది. దీనినే మనం 'శీర్షిక ' అని అంటాము. ఈ శీర్షికలో హేమాను ఎజ్రా వంశం వాడని ఉంది. ఎజ్రా యాజకుడు. అంటే ఇతనిది యాజకుల సంతతి. 88వ కీర్తనలో హేమాను జీవితంలో నాలుగు అననుకూల పరిస్థితులు మనకు కానవస్తాయి.

| | | |
|---|---|---|
| Weakness | – | బలహీనత |
| Sickness | – | అనారోగ్యం |
| Loneliness | – | ఒంటరితనం |
| Darkness | – | అంధకారం |

ఈ నాలుగు గోడల మధ్య ఇతడు బంధీ చేయబడ్డాడు. ఈ విషయలను చూద్దాం.

**1. బలహీనత (Weakness) :**

''సమాధిలోనికి దిగువారిలో నేనొకనిగా ఎంచబడితిని, నేను త్రాణలేని వానివలే అయితిని'' అంటున్నాడు (కీర్తనలు 88:4). ఇతడు బలహీనుడే గాని భక్తిహీనుడు కాదు. సమాధిలోకి పోయేవారి జాబితాలో చేరిపోయాడు. బలం పూర్తిగా హరించుకుపోయింది. తన బలహీనత ద్వారా శల్యంలా అయిపోయాడు. ఇతనికి కలిగిన బలహీనత చెప్పశక్యం కానిది. ఇతని బలహీనత ఇతనిని మరీ కృంగతీసింది.

**2. అనారోగ్యం (Sickness) :**

"బాల్యం నుండి నేను బాధపడి చావునకు సిద్ధమైతిని" (కీర్తనలు 88:15) అని హేమాను తన కీర్తనలో తన బాధను వ్యక్తం చేస్తున్నాడు. ఈ అనారోగ్యం ఇతనికి మధ్యలో వచ్చింది కాదని చిన్ననాటినుండే ఈ వ్యాధికి ఈ బాధకు ఆయన గురి అవుతున్నాడని మనకు విదితమౌతుంది. ఇంతటి తీవ్రమైన అనారోగ్యం ఏమై ఉంటుంది? కొందరు పాతనిబంధన పండితులు ఇది బహుశా కుష్టువ్యాధి అయి ఉండవచ్చు అని భావిస్తారు. ఇతని రోగము ఇతని మనసుని కృంగదీసింది. హేమాను రోగము సంఘానికి సమాజానికి అతనిని దూరం చేసింది.

**3. ఒంటరి తనం (Loneliness) :**

"నా ప్రియులను, నా స్నేహితులను నీవు నాకు దూరముగా ఉంచావు" (కీర్తనలు 88:18), ఇతనికి కలిగిన రుగ్మతను బట్టి ఇతనికి సంబంధించిన వారంతా దూరమై పోయారు. ఇక్కడ హేమాను ఆ జాబితా ఇస్తున్నాడు.

1. నా ప్రియులు నాకు దూరమయ్యారు, ప్రియులు అంటే భార్య, పిల్లలు, తల్లి, తండ్రి, రక్తసంబంధులు.

2. స్నేహితులు విడిచారు. ఇతని దగ్గర ఉండి అనుదినము ముచ్చటిస్తూ ప్రేమగా మాటలాడే నేస్తాలు ప్రస్తుతం ఆయనకు చేరువగా లేరు.

3. నెలవరులు దూరమయ్యారు. నెళవరులు అంటే "పరిచయస్తులు", పరిచయం ఉన్న వారెవ్వరు దగ్గరకు కూడా రావడం లేదు. పరిచయస్తులకు పనికిరాని వాడయ్యాడు.

**4. అంధకారం (Darkness) :**

"చీకటియే నాకు బంధువర్గమాయెను" (కీర్తనలు 88:18). "చీకటి స్థలాలలో అగాధములో నన్ను ఉంచావు" (కీర్తనలు 88:6) అని హేమాను అంటున్నాడు. ఎంతటి విచార ఛాయలు హేమానును ఆవరించాయో చూడండి.

హేమాను బలహీనుడుగా ఉన్నా, అనారోగ్యంగా ఉన్నా, ఒంటరిగా ఉన్నా, అంధకారంలో ఉన్నా అతడు ప్రార్థన మానలేదు. హేమానుకు రెండు కోణాల నుండి మనము గమనించాలి. ఒకవైపు బాధ, మరోవైపు ప్రార్థనా జీవితం. ఇతడు రోగబాధితుడుగా ఉన్నను దేవుణ్ణి మరువలేదు. ఈయన ప్రార్థన జీవితం నుండి మరికొన్ని ఆధ్యాత్మిక పాఠాలు మనం నేర్చుకొందాం.

**1. హేమాను నమ్మదగినవాడు :**

హేమాను అంటే బైబిల్ నిఘంటువులో 'నమ్మదగినవాడు' లేదా 'కుడిచెయ్యి' అని ఉంది. అనారోగ్యాలలో కూడా హేమాను నమ్మదగినవాడుగా ఉన్నాడు. దేవుడు బాగుచేయలేదని, దేవుడు ముట్టలేదని, మందు పూయలేదని, కృంగిన స్థితిలో కూడా నమ్మదగినవాడుగా ఉన్నాడు.

ప్రియ చదువరులారా! కష్టాలలో మనము హేమానువలే నమ్మదగినవారముగా ఉన్నామా? మోషే "యెహోవా ఇల్లంతటిలో నమ్మదగినవాడుగా జీవించాడు" (హెబ్రీ 3:2). ఆయన బిడ్డలు నమ్మదగిన వారుగా ఉండాలి. నాకు తెలిసిన ఒక ఫాదర్‌గారున్నారు. వారి సంఘము గొప్ప ఆధ్యాత్మిక సంఘము. ఆ సంఘము ఒక మహాపట్టణములో ఉంది. ఆ పట్టణములో ఎన్నో బ్యాంకులు, మరెన్నో సంస్థలు, ఎన్నో షాపులు, వ్యాపార సంస్థలు ఉన్నాయి. వీళ్ళంతా ఆ ఫాదర్‌గారికి ఫోన్ చేసి మీ సంఘ సభ్యులు నమ్మదగిన వారుగా ఉన్నారు. మా దగ్గర పనిచేయుటకు మీ సభ్యులు కావాలి అని అనేక మంది ఆ ఫాదర్‌గారికి ఫోన్లు చేస్తుంటారు. ఎంత మంచి సాక్ష్యం!

**2. హేమాను ధ్యాన హృదయం కలవాడు :**

శీర్షికలో 'హేమాను రచించిన దైవ ధ్యానం' అని ఉంది. ఇతను ధ్యాన హృదయం కలవాడు. ధ్యానం అనే మాటకు ఆంగ్లపదం 'Devotion' దైవ సంబంధమైన విషయాలు ధ్యానం చేయుట ద్వారా కొన్ని అనారోగ్యాలకు మనం దూరమౌతాము. ఈనాడు ఎన్నో ధ్యాన మందిరాలను మనము చూస్తున్నాము. "యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు" అని దావీదు భక్తుడు అన్నాడు. "ఇస్సాకు ధ్యానించుటకు బయలువెళ్ళెను" అని ఆది 24:63లో బైబిల్ గ్రంథం చెబుతుంది. ఇస్సాకు ధ్యానించుటకు 1. స్థలము ఉంది. 2. సమయం కూడా ఉంది. స్థలం – పొలం. సమయం – సాయంత్రం. అందుకే ఇస్సాకు బహుగా దీవించబడ్డాడు. నేను ధ్యానిస్తూ ఉండగా నాకు మంట పుట్టింది అన్నాడు దావీదు. ధ్యానించే స్వభావం కలవారు ధన్యజీవులవుతారు.

**3. హేమాను కీర్తన కారుడు :**

88వ కీర్తన హేమాను విరచితం. అంటే విశాదంలోకూడా కీర్తనలు రచించడం మర్చిపోలేదు, విశాదంలో ఏమి వ్రాస్తాను? అని అనుకోలేదు. హేమాను విశాద కీర్తనగా ఈ కీర్తన రూపుదిద్దుకుంది. హేమాను కలమునుండి ప్రాణము పోసుకున్న ఈ అక్షర గీతాలు మరీ సజీవమయ్యాయి. దానికి కారణము ఈయన విరచితమైన ఈ కీర్తన పవిత్ర బైబిల్ గ్రంథంలో చోటుచేసుకుని మనము చదవడానికి అనుకూలమయింది. దేవునికి స్తోత్రము.

నాకు తెలిసిన ఒక వృద్ధ కవి వృద్ధాప్యంతో పెనుగులాడుతున్నాడు. ఆయన రచించిన ఎన్నో గీతాలను క్రైస్తవసంఘం పాడుకుంటుంది. చాలా సంవత్సరాల క్రిందట నేను ఆయనను కలుసుకున్నాను. ఆయన వృద్ధాప్యంలో అనారోగ్యంతో ఉన్నాడు. అయ్యగారూ! మీరు పాటలు వ్రాయడం లేదా అంటే "ఇల్లు తగలబడి ఒకడు ఏడుస్తుంటే ఇంకొకడు బొగ్గులు ఏరుకున్నట్లు ఉందయ్యా నీ విషయం" అని నన్ను అన్నాడు. నేను విచారంలో ఉన్నాను. ఇక పాటలు ఏమి వ్రాయను? అన్నట్లు ఉంది ఆయన జవాబు. ఇలాంటి పరిస్థితుల్లోనే హేమాను ఈ గీత రచన చేశాడు. హేమాను శోకంలో ఉన్నాడని ఊరుకుంటే, హేమాను రోగగ్రస్తుడుగా ఉన్నాడని మౌనం వహించి ఉంటే, చేతులు పనిచేయడం లేదని కలం పట్టకుండ ఉంటే మనకు ఈ చక్కని కీర్తన లభ్యమయ్యేది కాదు, దేవునికి స్తోత్రాలు.

హేమాను గోడు గానంగా మారింది. అనారోగ్యం ఆలాపనగా మారింది. ఈ ఆలాపన బైబిల్ గ్రంథంలో చోటుచేసుకుంది.

**4. హేమాను రక్షణ అంగీకరించినవాడు :**

"నా రక్షణ కర్తవగు దేవా" అని హేమాను వ్రాశాడు (కీర్తనలు 88:1). శ్రమలలో సైతం దేవుడిచ్చిన రక్షణ హేమాను విస్మరించలేదు. ఇతనికి యెహోవా ఇంకా రక్షకునిగానే ఉన్నాడు. దేవుడిచ్చిన రక్షణను నిర్లక్ష్యము చేయక లక్ష్యం చేస్తున్నాడు. హేమాను మీదికి వచ్చే చీకటి అంతటిలోనూ అతడు మునిగి ఉన్న కడగండ్లన్నింటిలోనూ అతడు ఒకే ఒక్క గొప్ప సత్యాన్ని హత్తుకొని ఉన్న సంగతి జాగ్రత్తగా గమనించండి. అతని రక్షణ దేవుడైన యెహోవాయే. తన ప్రార్థన దేవునికి ఇంకా వినబడలేదని అతడు అనుకొన్నప్పటికీ దేవునికి మొరపెడుతూనే ఉన్నాడు. రక్షణ పాత్ర చేతపుచ్చుకొని యెహోవాకు ప్రార్థన చేయడం ఈయన మర్చిపోలేదు.

కొందరు శ్రమలు కలిగితే రక్షణనుండి పై తొలగిపోతారు. రక్షణ పొందినవారు కనుకనే బాధలను భరిస్తూ వచ్చాడు (రోమా 8:35).

**5. హేమాను ప్రార్థనా పరుడు :**

"రాత్రివేళ నేను నీ సన్నిధిని మొరపెట్టినాడు నా ప్రార్థన నీ సన్నిధిని చేరునుగాక (కీర్తనలు 88:1). హేమాను శ్రమలలో ప్రార్థన మరువలేదు.

1. ఉదయం ప్రార్థిస్తున్నాడు (కీర్తనలు 88:13).
2. రాత్రి ప్రార్థిస్తున్నాడు (కీర్తనలు 88:9).
3. దినమంతా ప్రార్థిస్తున్నాడు (కీర్తనలు 88:1).

ప్రార్థన హేమాను జీవితభాషగా మారింది.

1. మనకు జీవిత భాగస్వాములు ఉన్నారు.
2. వ్యాపార భాగస్వాములు ఉన్నారు.
3. ప్రార్థన భాగస్వాములు ఉన్నారు. కాని వీరెవ్వరూ లేని వ్యక్తి హేమాను. వీరంతా ఇతణ్ణి విడిచి వెళ్ళిపోయారని ముందు పాఠంలో మనం నేర్చుకున్నాము. మనకు వ్యక్తిగత ప్రార్థన (Personal Prayer), కుటుంబ ప్రార్థన (Family Prayer), సంఘ ప్రార్థన (Church Prayer) ఉన్నాయి. కాని వ్యక్తిగత ప్రార్థన తప్ప తక్కినవేవీ లేని భక్తుడు హేమాను. సమాజం అతణ్ణి బహిష్కరించింది. కుటుంబం తనను విడిచి వెళ్ళింది. ఒంటరిగా దేవునితో సన్నిహిత సంబంధం కలిగి ఉన్నాడు.

**దేవుని ముఖం చూచే హేమాను :**

ప్రార్థనలో హేమాను అనుదిన దేవుని ముఖం చూచేవాడు. ఎందుకో ఒకనాడు దేవుడు తన ముఖాన్ని హేమానుకు చాటువేశాడు. కారణం తెలియదు. అది సహించలేని ఈ ప్రార్థన పరుడు "యెహోవా నీవు నన్ను విడుచుట ఏల? నీ ముఖము నాకు చాటుచేయుట ఏల?" అని ఆక్రందనతో దేవుణ్ణి ప్రార్థించాడు.

**6. హేమాను దేవునికి భయపడినవాడు :**

"బాల్యము నుండి నేను బాధపడి చావునకు సిద్ధమైతిని. నీవు పెట్టు భయము చేత నేను కలవర పడుచున్నాను" (కీర్తనలు 88:15). దేవుడు అంటే భయము కలవాడు. ఇది భక్తితో కూడిన భయం. శ్రమలలో కొందరు దేవుణ్ణి విడిచివెళ్ళిపోతారు. ఆయనకు భయపడడం మానివేస్తారు.

కొందరికి కుక్కలంటే భయం. కొందరికి యజమానులంటే భయం, కొందరికి భర్తలంటే భయం, కొందరికి దొంగలంటే భయం. ఇలా ఎన్నో భయాలు, హేమానుకు దేవుడంటే భయం, బాల్యము నుండి రోగ బాధతో ఉన్నాడు. దేవునికి భయపడ్డాడు కనుక...

1. రోగాని భయపడలేదు.
2. ఒంటరితనానికి భయపడలేదు.
3. మనుష్యులకు భయపడలేదు.
4. మృత్యువునకు భయపడలేదు.
5. చీకటికి భయపడలేదు.
7. సాతానుకు భయపడలేదు.
6. చివరకు సమాధికి కూడా భయపడలేదు.

యెహోవాకు భయపడేవాడు దేనికీ భయపడడని 112వ కీర్తనలో దావీదు భక్తుడు చెప్పాడు. మనం కూడా దేవునికి భయపడితే దేనికీ భయపడం.

హేమాను ప్రార్థనా పరుడు. దేవునితో సంబంధం కలవాడు కనుక

1. ఆయన బలహీనత – బలంగా మారింది.
2. ఆయన అనారోగ్యం – ఆరోగ్యంగా మారింది
3. ఆయన ఒంటరితనం – సహవాసంగా మారింది.
4. ఆయన అంధకారం – వెలుగుగా మారింది.

మన జీవితాలలో కూడా ఇట్టి నిరీక్షణ కలిగి జీవిద్దాం. **– రెవ.సామ్యేల్ బాబు బైరపోగు**

# పెంతుకోస్తు మహాసభలు విజయవంతం చేయండి



**మండపేట :** మండపేటలో 9 రోజులు పాటు నిర్వహించనున్న పెంతుకోస్తు మహాసభలను విజయవంతం చేయాలని తాపేశ్వరం జీసస్ క్రైస్ట్ గ్లోరీ చర్చ్ పాస్టర్, బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ డా౹౹డేనియల్ పాల్ పేర్కొన్నారు. మండపేట స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న పెంతుకోస్తు మహాసభల నిర్వహణ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపేటలో ప్రతి ఏడాది పెంతుకోస్తు మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 23 గురువారం నుండి 31 వరకు ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఈ మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. వేలాది మంది క్రైస్తవులు, క్రైస్తవతరులు ఉపదేశకులు దైవజనులు హాజరవుతారని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి 25 మంది దైవజనులు ప్రత్యేకంగా విచ్చేస్తున్నారని తెలిపారు. తొమ్మిది రోజులు ఇక్కడికి వచ్చే క్రైస్తవులందరి కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. మూడు విభాగాల్లో సభలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 23వ తేదీ పెంతుకోస్తు క్రైస్తవ మహాసభలను ఆరంభిస్తామని పేర్కొన్నారు. డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ షారోన్ ప్రత్యేక వర్తమానం అందజేస్తారని తెలిపారు. అలాగే ప్రఖ్యాతి చెందిన ప్రసంగీకులు బ్రదర్ అనిల్ కుమార్ ఈనెల 31న రాత్రి ప్రత్యేక వర్తమానాన్ని అందజేస్తారని ఆయన పేర్కొన్నారు. పలువురు ప్రముఖులు దైవజనులు ఈ సభలకు హాజరై సందేశాన్ని అందజేస్తారని తెలిపారు. మండపేట పరిసర ప్రాంతాల నుంచి క్రైస్తవులు ఈ సభలకు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉండ్రాజవరపు సుందర విజయం, జి.ఎస్.వి.మణి కుమార్, ఎమ్.డేవిడ్ రాజు, కె.ఎలీషా రాజు, వి.శ్యామ్ మహిమ కుమార్, ఎమ్.యేసురత్నం, ధూళి జయరాజు, గోశాల ప్రసాద్(ఏలీయా) గాలింకి నాగేశ్వరరావు, విక్టర్ సమూయేలు, జి.పాల్ సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్‌లో గొప్ప ఉజ్జీవం



పంజాబ్‌లో గొప్ప ఉజ్జీవం రగులుకుంది. క్రైస్తవ్యం వైపుకి జరిగిన మార్పులు ఒక అద్భుతమైన ఆత్మరక్షణ ఉజ్జీవము ప్రారంభం అని భావించవచ్చు. గత రెండు సంవత్సరాలలో 3.5 లక్షల మంది యేసు ప్రభువును సొంత రక్షకునిగా అంగీకరించారు. ఈ మార్పుల కారణంగా పంజాబ్లో తారన్ తారన్ జిల్లాలో క్రైస్తవుల జనాభా 102% పెరిగింది. ఈ విధమైన అద్భుతమైన మార్పులు స్థానిక సమాజాన్ని ప్రభావితం చేస్తున్నాయి, మరియు ఆధ్యాత్మికంగా ఒక పెద్ద పునరుత్థానం మొదలవుతున్నట్లు స్పష్టం అవుతోంది.

# భారతదేశ గణతంత్ర దినోత్సవం

1946లో నాటి బ్రిటీష్ ప్రధాని క్లెమెంట్ అట్లీ ముగ్గురు మంత్రుల ప్రతినిధి వర్గాన్ని ఇండియాకు పంపాడు. ఈ ప్రతినిధులు, త్వరలో భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందనున్నదని చెప్పి, దేశానికి తగిన రాజ్యాంగాన్ని రూపొందించుకోవలసినదని మన దేశ నాయకులను కోరినారు. డా॥రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షుడుగా, డా॥అంబేద్కర్ రచనా సంఘం అధ్యక్షుడుగా 1946 నవంబర్‌లో ఒక రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేయబడింది. ఈ రాజ్యాంగం అమలులోకి రావడం వలన భారత్ సర్వతంత్ర స్వతంత్ర గణతంత్ర (రిపబ్లిక్) రాజ్యాంగం అవతరించింది. దీనిననుసరించి భారత రాష్ట్రపతి ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధుల చేత ఎన్నుకోబడతాడు. రాష్ట్రపతి పదవి కాలపరిమితి 5 సంవత్సరాలు. రాజ్యాంగం అమలుకు జనవరి 26వ తేదీనే ఎన్నుకోవటానికి ఒక కారణముందంటారు. భారతీయులెవరూ సభ్యులుగా లేనందున 'సైమన్ కమిషన్'ను వ్యతిరేకించిన కాంగ్రెస్ నాయకులు 1930 డిసెంబర్‌లో బొంబాయిలో సమావేశమై 1931 జనవరి 26వ తేదీన దేశీయులందరూ స్వాతంత్ర్యదినోత్సవం జరుపుకోవాలని తీర్మానించారు. ఆ శుభదినాన్ని దృష్టిలో ఉంచికొని 1950 జనవరి 26వ తేదీ నుంచి రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చారని అంటారు.

## జాతీయ చిహ్నం



सत्यमेव जयते

అశోక చక్రవర్తి స్థాపించిన సారనాథ్ స్థూపం నుండి జాతీయ చిహ్నాన్ని రూపొందించారు. 1950 జనవరి 26న జాతీయ చిహ్నాన్ని భారత ప్రభుత్వం ఆమోదించింది. అశోక స్తంభం అగ్రభాగాన మొత్తం నాలుగు సింహాలుంటాయి. అయితే మూడు కనిపిస్తూ ఉంటాయి. ఒకటి వెనక ఉండటంవల్ల కనిపించదు. దీని మధ్యలో 24 రేకులతో ధర్మ చక్రం ఉంటుంది.

గంట ఆకృతిలో ఉండే కలువ పుష్పంపై ఒక ఎద్దు, గుర్రం, ఏనుగు, సింహం ఉంటాయి. చక్రం రేకులు వీటిని విడదీస్తూ ఉంటాయి. జాతీయ చిహ్నం భారత రాష్ట్రపతి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికార ముద్ర. దీనిని అధికార కార్యకలాపాలకు మాత్రమే వినియోగించాలి. దీని పట్ల అత్యున్నత గౌరవం విధేయత పాటించాల్సి ఉంది. స్వతంత్ర్య భారతదేశ గుర్తింపునకు, సార్వభౌమత్వానికి ఇది నిదర్శనం.

## జాతీయ గీతం



'జనగణమన...'ను నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ రచించారు. దీనిని 1950 జనవరి 24న రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత జాతీయ కాంగ్రెస్ కలకత్తా సదస్సులో 1911 డిసెంబర్ 27న దీనిని మొట్టమొదటి సారిగా ఆలపించారు. జనగణమనలో అయిదు పద్యాలున్నాయి. అందులో మొదటి పద్యంలో జాతీయగీతం పూర్తిగా ఉంది. ఈ గీతం ఆలాపన సమయం సుమారు 52 సెకన్లు.

జనగణమన అధినాయక జయహే
భారత భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా
ద్రావిడ, ఉత్కళ వంగ
వింధ్య, హిమాచల, యమునా, గంగ
ఉచ్ఛల జలధితరంగ
తవ శుభనామే జాగే
తవ శుభ ఆశిష మాగే
గాహే తవజయ గాథా
జనగణ మంగళదాయక జయహే
భారత భాగ్య విధాతా
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!

భావం : జనులందరి మనస్సులకూ అధినేతవూ, భారత భాగ్య విధాతవూ అయిన నీకు జయమగుగాక, పంజాబు, సింధు, గుజరాత్, మహారాష్ట్ర, ద్రావిడం, ఉత్కళ, వంగదేశాలతోను, వింధ్య, హిమాలయ పర్వతాలతోను, యమునా, గంగ ప్రవాహాలతో ఉ వ్వెత్తుగా లేచే సముద్ర తరంగాలతోను శోభించే ఓ భారత భాగ్యవిధాతా! వాటికి నీ శుభనామం ఉద్బోధ కలిగిస్తుంది. అవి నీ ఆశీస్సులు అర్థిస్తాయి. నీ జయగాథల్ని గానం చేస్తాయి. సమస్త జనులకు మంగళ ప్రదాతవూ, భారత భాగ్యవిధాతవూ అయిన నీకు జయమగుగాక! జయమగుగాక! జయమగుగాక!

## జాతీయ పక్షి



భారత జాతీయ పక్షి నెమలి. ముగ్ధమనోహర రూప లావణ్యానికి, అపరిమిత ఉత్సాహం, ప్రేమకు ప్రతిరూపం నెమలి. భారత సంస్కృతిలో దానికొక విశిష్ట స్థానం ఉంది. మతపరమైన విశ్వాసాలు, పార్లమెంటు చేసిన చట్టం వీటి పరిరక్షణకు దోహదం చేస్తున్నాయి. భారతీయ నెమలి అందంగా విసన కర్ర రూపంలో అందమైన పురివిప్పిన ఈకలతో ఉంటుంది. కళ్ల కింద తెల్లని పొర, సన్నని పొడవైన మెడ ప్రత్యేక ఆకర్షణలు. ఆడ నెమలి కంటే మగ నెమలి ఎక్కువ రసరమ్యంగా ఉంటుంది. అది పురివిప్పి ఆడుతుంటే ఎంతో హృద్యంగా ఉంటుంది. ఆడ నెమలిని ఆకర్షించేందుకు మగ నెమలి పురివిప్పి ఆడుతుందని చెబుతారు. 1972 భారతీయ వన్యప్రాణి సంరక్షణ చట్టం నెమలులకు రక్షణ కల్పించేందుకు ఎంతో దోహదం చేస్తోంది.

## జాతీయ క్రీడ



హాకీ భారత జాతీయ క్రీడ హాకీ. భారతదేశంలో హాకీకి సుదీర్ఘచరిత్ర ఉంది. హాకీ క్రీడకు భారత్ పుట్టినిల్లు. అనేక సంవత్సరాల పాటు హాకీలో భారత్‌కు ఎదురే లేదు. ఒలింపిక్స్‌లో భారత్‌కు ఎనిమిదిసార్లు (ఇందులో ఆరుసార్లు వరుసగా) స్వర్ణ పతకాలు లభించాయి. హాకీ అంటే వెంటనే స్ఫురణకు వచ్చే పేరు ధ్యాన్ చంద్. 1928 భారత్ హాకీకి సువర్ణాధ్యాయం వంటిది.

## జాతీయ జంతువు



పెద్దపులి భారత జాతీయ మృగం. భారతదేశ వన్యసంపదకు ఇది ప్రతిరూపం. అందమైన రూపం. బలం, పటుత్వం అంతులేని శక్తుల అపురూప కలయికే పెద్దపులి. ఈ లక్షణాలే దానికి విశిష్టతను ఆపాదించి పెట్టాయి. ప్రపంచ పులుల జనాభాలో సగం భారత దేశంలోనే ఉన్నాయి. వీటిని సంరక్షించేందుకు భారత ప్రభుత్వం 1971లో టైగర్ ప్రాజెక్టును ప్రారంభించింది. పులుల్లో మొత్తం ఎనిమిది జాతులున్నాయి. ఇందులో రాయల్ బెంగాల్ జాతి భారతదేశం అంతటా కనిపిస్తోంది. 1993లో భారతదేశంలో పులుల సంఖ్య 3,750గా లెక్కకట్టారు. ప్రాజెక్టు టైగర్ పథకం కింద దేశంలో మొత్తం 23 టైగర్ రిజర్వ్‌లను ఏర్పాటు చేశారు. అధికారుల నిర్లక్ష్యం, విచ్చలవిడిగా వేటాడటం వల్ల దేశంలో పులుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. కొన్ని రిజర్వుల్లో అసలు పులులే లేని పరిస్థితి నెలకొంది. అనేక ఆసియా దేశాల్లో ఇవి జాతీయ మృగంగా ఉంది. ఫెలిడే జాతికి చెందిన పెద్దపులి ఎత్తు 13 అడుగులు, బరువు 300 కిలోలు ఉంటుంది. వంటరిగా గడిపేందుకు ఇష్టపడుతుంది. పెద్దపులుల్లో తొమ్మిది ఉపజాతులుంటాయి.

## జాతీయ పతాకం



త్రివర్ణ పతాకం భారతదేశ జాతీయ పతాకం. ఇందులో మూడు వర్ణాలుంటాయి. పైన ముదురు కాషాయరంగు, మధ్యలో తెలుపు. అడుగు భాగంలో ముదురు ఆకుపచ్చరంగు ఉన్నాయి. జాతీయ పతాకాన్ని అడ్డంగా మూడు సమాన వెడల్పులుగా విభజించారు. తెలుపు భాగం మధ్యలో నీలం రంగులో అశోకుని ధర్మ చక్రం ఉంటుంది. ఇది సారనాథ స్థూపంలోని ధర్మ చక్రం. ఈ చక్రం వ్యాసం జాతీయ పతాకంలో మధ్యన ఉన్న తెల్లభాగం వెడల్పు అంత ఉంటుంది. అందులో 24 ఆకులుంటాయి. 1947 జులై 22న రాజ్యాంగ పరిషత్ జాతీయ పతాకం సమూనాను ఆమోదించింది. జాతీయ పతాకాన్ని వినియోగించడం, ప్రదర్శించడం పతాక నిబంధనలకు అనుగుణంగా ఉండాలి.

## జాతీయ పుష్పం



కలువ పువ్వు భారత జాతీయ పుష్పం. ఆధ్యాత్మికత, ప్రయోజకత్వం, సంపద, విజ్ఞానం, ప్రకాశానికి ఇది ప్రతిరూపం. మురికి నీటిలో ఇది పెరిగినా దాని స్వచ్ఛత అపురూపం. హృదయం మనస్సుల స్వచ్ఛతకు ఇది ప్రతి రూపం. నింపియా జాతికి చెందిన ఈ పుష్పం వికసించిన వెడల్పైన రేకలతో సుగంధం వెదజల్లుతుంటుంది. తక్కువ లోతుగల నీటిలో మాత్రమే పెరుగుతుంది.

## జాతీయ వృక్షం



మర్రి భారత జాతీయ వృక్షం. గ్రామీణ ప్రాంతాల్లో ఇది ఎక్కువగా కనిపిస్తూ ఉంటుంది. అత్యంత విశాలమైన ఈ చెట్టు అనేక పక్షులకు ఆవాస ప్రాంతంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో అనేక కార్యకలాపాలకు ఈ చెట్టు ఆలవాలంగా ఉంటుంది. పైకి మాత్రమే విస్తారంగా కనిపించడం కాదు. భూగర్భంలో అత్యంతలోతైన ప్రాంతాలకు దీని వేళ్లు వ్యాపించి ఉంటాయి. చెట్టుపై భాగం నుండి భూమిలోకి ఊడలు దిగుతాయి. చెట్టు భూమిపై పటిష్టంగా నిలదొక్కుకుని ఉండేందుకు విరివిగా విస్తరించడానికి ఇవి ఉపయోగపడతాయి. దీని జీవితకాలం కూడా చాలా ఎక్కువ. అత్యంత పవిత్రమైన చెట్టుగా దానికి పేరుంది. దీని కాండం అత్యంత భారీగా వెడల్పుగా ఉంటుంది. దీని వేళ్లు అనేక ఎకరాల వరకూ వ్యాపించి ఉంటాయి. గ్రామీణ ప్రజలకు ఇది చల్లని నీడనిస్తుంది. ఇప్పటికీ మర్రి చెట్టు ప్రాంగణాలు గ్రామాల్లో సమావేశ స్థలాలుగా ఉంటాయి. మర్రిచెట్టు నీడలో గ్రామాల్లో రచ్చబండ నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. ఇప్పటికీ గ్రామాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో ఊరి పెద్దలు ఇక్కడ సమావేశమవుతుండటం గమనించవచ్చు.

## జాతీయ గేయం



బంకిమ్ చంద్ర ఛటర్జీ రాసిన 'వందేమాతరం' భారత జాతీయ గేయం. 1875లో ఆయన దీనిని రచించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ దీనిని స్వరపరిచి గానం చేశారు. ఈ గేయంలో నిగూఢమైన అర్థాన్ని శ్రీ అరబిందో విశదీకరించారు. దీనిని ఆంగ్లంలో తర్జుమా చేశారు. ఇదే అధికార జాతీయ గేయంగా మారింది.

వందేమాతరం
వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్య శ్యామలాం మాతరం: వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకితయామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం

**భావం :** భారత మాతకు వందనం, తియ్యని నీటితో, కమ్మని పండ్లతో, చల్లని గాలులతో, పచ్చని పైర్లతో విలసిల్లే భారతమాతకు వందనం, రాత్రులు తెల్లని వెన్నెలతో పులకిస్తూ విరబూసిన చెట్లతో శోభిస్తూ స్వచ్ఛమైన నవ్వులతో మధురమైన మాటలతో మాకు సుఖాలు కలిగిస్తూ వరాలనిచ్చే భారతమాతకు వందనం.

## జాతీయ ఫలం



మామిడి పండు భారత జాతీయ ఫలం. భారతదేశంలో దాదాపు అన్ని ప్రాంతాల్లో మామిడి మొక్కలు కనిపిస్తాయి. అయితే కొండ ప్రాంతాలు ఇందుకు మినహాయింపు. విటమిన్ ఎ,సి,డిలు పుష్కలంగా ఉండే మామిడిలో వందలాది రకాలున్నాయి. అలెగ్జాండర్ హుయాన్ సాంగ్ (చైనా యాత్రికుడు) దీనిని ఘనంగా ప్రస్తుతించారు. మొగల్ చక్రవర్తి అక్బర్ లక్షలాది మామిడి మొక్కలను నాటించాడు.


దేవునికి స్తోత్రం!
"మేము ఉపవాసముండి.. మా దేవుని వేడుకొనగా ఆయన మా మనవిని అంగీకరించును" ఎజ్రా 8:23
ఆమేన్!!
క్రిష్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్
ప్రతిష్టిత ఉపవాస దీక్ష కూడికలు
2025 జనవరి
29,30,31
బుధ,గురు,శుక్రవారములు
ఉదయం 10 గం॥లకు,
సాయంత్రం 6 గం॥లకు
బిషప్. డా॥ ఎదురుమొండి మోజెస్ గారు
కోదాడ
రెవ. సీయోను కుమార్ గారు
గుండేపల్లి
పాస్టర్. డాక్టర్ బాబు గారు
బ్రాహ్మణగూడెం
ప్రేమతో ఆహ్వానించువారు
దైవజనులు : లాల్‌బహదూర్ శాస్త్రి జక్కల
అందరికి ఆహ్వానము
CGM CHRISTIAN GOSPEL MINISTRIES
వై-జంక్షన్
సుబ్బారావుపేట, రాజమహేంద్రవరం
సుబ్బారావు పేట - సింహాచలనగర్ - శాటిలైట్ సిటి సంఘాలు
ప్రత్యేక ఆకర్షణ : సి.జి.యమ్. క్వయిర్ & ఆర్కెస్ట్రా


ఆయన కృప నిరంతరముండును - కీర్తనలు 136:4
స్వదేశాగమన శుభాకాంక్షలు
ప్రభువు మహా కృపను బట్టి
శ్రీ మోర్త కిషోర్ కుమార్ గారు, శ్రీమతి సుభాషిణి గారు
Director, Omega Group of Companies, Chennai
బేబి ఆశ్రియ ఏంజిల్
2025 జనవరి 10వ తేది నుండి 25వ తేది వరకు
జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, స్విట్జర్‌లాండ్ దేశములలో పర్యటించి,
క్షేమముగా ఇండియాకు తిరిగి విచ్చేయుచున్న
శుభసందర్భముగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...
ఇట్లు
అత్తయ్య - మామయ్య
శ్రీమతి రెవ.ముంగమూరి రూత్ లిల్లీ
యేసయ్య దీవెన ప్రార్థన మందిరము వ్యవస్థాపకులు
శ్రీ ముంగమూరి పుత్రరాజు కన్వీనర్
తోడల్లుడు - వదిన
శ్రీ వాసిపల్లి దేవరాయులు, శ్రీమతి సుహాసిని,
Asst.Elect.Inspector, RJY
మాస్టర్ అరుణ్‌పాల్
శ్రీ మోర్త కిషోర్ కుమార్ గారు, శ్రీమతి సుభాషిణి గారు
Director, Omega Group of Companies, Chennai
బేబి ఆశ్రియ ఏంజిల్
వాసిపల్లి శ్యామల (అమ్మ) - శ్రీ వర్ధనపులూథర్ కుమార్, శ్రీమతి నిర్మలమ్మ
ఏలేటి శామ్యూల్ జాన్ (లేటు), శ్రీమతి రాణి - ఒరిగేటి ప్రవీణ్ కుమార్, శ్రీమతి దీప్తి, - కుమారి ప్రీతి,
వై.లలిత రత్నమణి (అత్తయ్య) - గరికిన మస్సేను మరియు యేసయ్య దీవెన ప్రార్థన మందిర సంఘసభ్యులు







Edited, Printed & Published by G. Nageswara Rao, On behalf of Mahima Sabdham Imprints, 73-4-1, Narayanapuram, Rajahmundry. Cell : 93902 09376